క్లుప్తంగా

బీమా చెక్కు పంపిణీ

మధిర: మండలంలోని దెందుకూరు సహకార సంఘం పరిధిలోని సభ్యుడిగా నమోదైన రాంబాబు ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఇన్సూరెన్స్ చెక్కును సొసైటీ అధ్యక్షుడు కోట వెంకటకృష్ణ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రైతు సంఘంలో సభ్యుడిగా చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నెలకుదిటి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

వైరా: పంట నష్టపోయిన రైతులకు అందించే పరిహారంలో అక్రమాలకు పాల్పడ వారిపై చర్యలు తీసుకోవాలని కొణిజర్ల మండలం చిన్నమునగాలకు చెందిన రైతులు స్థానిక ఏడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. వాస్తవ పంట నష్టానికి రైతులకు పరిహారం అందిన జాబితాకు పొంతన లేదన్నారు. పూర్తిగా పంట నష్టపోయిన రైతులకు కూడా నామ మాత్రపు పరిహారం అందించారన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆళ్లపాడులో మసీదు కమిటీ ఎన్నిక

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో మసీదు నూతన కమిటీ ఎన్నికను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ సలీం, ఉపాధ్యక్షుడిగా షేక్ కుల్షాన్‌బాషా, సహాయ కార్యదర్శిగా ఎస్‌కే జాన్‌ఫీరా, కోశాధికారిగా ఎస్‌కే మదార్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యునిగా ఎస్‌కే నాగుల్‌మీరా, ఎస్‌కే సర్దార్, ఎస్‌కే జాన్‌పాషాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఆరీఫ్, సాధిక్, ఖాజా, రహీం, పక్రుద్దీన్, నాగుల్‌మీరా, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన

వైరారూరల్: మండలంలోని స్టేజీపినపాక గ్రామంలో సోమవారం కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక వ్యతిరేక దినోత్సవంలో భాగంగా కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కౌన్సిలర్ మాధవి మాట్లాడారు. పిల్లలను పనిలో కాకుండా బడిలో చేర్పించాలని సూచించారు. అదే విధంగా బాల కార్మిక వ్యవస్థలను నిర్మూలించే బాధ్యతను ప్రతీ ఒక్కరు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మొబిలైజర్ రామదాసు, లక్ష్మీస్వరాజ్యం, సుమతి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

సత్తుపల్లిరూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన ఓ వ్యక్తికి సత్తుపల్లి పట్టణానికి చెందిన సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి అండగా నిలిచారు. కాకర్లపల్లి గ్రామానికి చెందిన గురజా లక్ష్మణ్ కోళ్ల వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడి దీనస్థితిని తెలుసుకున్న కొనకళ్ల సుధారాణి సోమవారం కాకర్లపల్లి వెళ్లి ఒక నెలకు సరిపడా నిత్యావసరాలు, బియ్యం వితరణగా ఇచ్చారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సపర్యలు

మధిర : మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు వెళ్లే రహదారిలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి ఎండకు స్పృహ కోల్పోయి పడిపోయాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఆర్కే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొర్నాల జ్యోతి రామకృష్ణ, నిహాల్ ల్యాబ్ అధినేత శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని వడదెబ్బ తగిలిన వ్యక్తికి సపర్యలు చేశారు. మెరుగైన చికిత్స కోసం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దీంతో సదరు వ్యక్తి ప్రాణాప్రాయం నుంచి బయటపడ్డారు.

జనరేటర్ వితరణ

పెనుబల్లి: మండలంలోని నీలాద్రీశ్వర ఆలయానికి సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జనరేటర్‌ను వితరణగా అందజేశారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్ శివప్రసాద్‌ల చేతుల మీదుగా లక్షా డెబ్బైఐదు వేల విలువైన జనరేటర్‌ను ఆలయ ఈఓ పాకాల వెంకటరమణ, చైర్మన్ వెంకటేశ్వరరావులకు అందించారు.

దెందుకూరు గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ

మధిర: మండలంలోని దెందుకూరు గ్రామాన్ని సోమవారం ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్ సందర్శించారు. గ్రామంలోని రైల్వే ట్రాక్‌కు రెండు వైపులా ఉన్న పంట పొలాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని, ఇటీవల జిల్లా కలెక్టర్ గౌతమ్‌ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్, రైతుల సమస్యను పరిష్కరించాలని ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్‌ని ఆదేశించారు. దీంతో ఆయన దెందుకూరు గ్రామానికి వచ్చి సంబంధిత రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.


కొణిజర్ల: కాచారంలో హాజరైన విద్యార్థులు


వేంసూరు: అడసర్లపాడు పాఠశాలలో..


సత్తుపల్లి: పెనుబల్లి ప్రాథమిక పాఠశాలలో..

తెరుచుకున్న పాఠశాలలు


ఎర్రుపాలెం: అయ్యవారిగూడెంలోని పాఠశాలకు వస్తున్న విద్యార్థులు



వైరా: ఉపాధ్యాయులకు శుభోదయం తెలుపుతున్న విద్యార్థులు

వైరా: విద్యాసంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులు పలు చోట్ల ఇబ్బందులకు గురి అయ్యారు. ఓ వైపు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఉండటం, మరో వైపు ఆ పథకం ద్వారా ఎంపిక కాని పాఠశాలల్లో అవే సమస్యలు దర్శనమిచ్చాయి. వైరా మండలంలో మొత్తం 47 పాఠశాలలుండగా 16 పాఠశాలలు మాత్రమే మన ఊరు మన బడి పథకానికి ఎంపికయ్యాయి. 3 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి అయ్యాయి. మరో 13 పాఠశాలల్లో అసంపూర్తిగానే ఉన్నాయి. సోమవారం మొత్తం 3050 మంది హాజరు కావాల్సి ఉండగా 1,112 మంది మాత్రమే హాజరయ్యారు. ఓ వైపు ఎండ తీవ్రత ఉండటంతో పాఠశాలలకు వచ్చేందుకు ఆసక్తి కనబర్చలేదు. కొణిజర్ల మండలంలో 3,779 మంది బాలబాలికలు హాజరు కావాల్సి ఉండగా మొదటి రోజు 1,506 మంది మాత్రమే హాజరయ్యారు. మండలంలోని రాజ్యాతండాలో బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం ఉండటం వల్ల పాఠశాలకు ఒక్క విద్యార్థి కూడా హాజరు కాలేదు. అతి తక్కువగా రెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో 7 మంది హాజరు అయ్యారు. మన ఊరు మన బడి పథకం పనులు కొణిజర్ల ,తనికెళ్లలో మాత్రమే పూర్తి అయ్యాయి. సింగరాయపాలెం, పల్లిపాడు, పెద్దగోపతి లో పనులు నిర్మాణ దశల్లోనే ఉన్నాయి. కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను సీఎంఓ రాజశేఖర్ ప్రారంభించారు. సర్పంచ్ సూరంపల్లి రామారావు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఏన్కూరు మండలంలో 52 పాఠశాలలకు గాను 2,654 బాల బాలికలుండగా వారిలో 900 మంది హాజరయ్యారు. 182 మంది ఉపాధ్యాయులకు గాను అందరూ హాజరయ్యారు. కారేపల్లి మండలంలో 73 పాఠశాలల్లో 4,600 మంది విద్యార్థులకు గాను 1,256 మంది హాజరయ్యారు.

నామమాత్రంగానే విద్యార్థులు..

సత్తుపల్లి: కల్లూరు మండలం కప్పలబంధంలో 50 మంది విద్యార్థులకు 15 మంది హాజరయ్యారు. కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులకు 35 మంది విద్యార్థులు, పెనుబల్లి ప్రాథమిక పాఠశాలలో 51 మందికి నలుగురు విద్యార్థులు, వి.ఎం.బంజరు పాఠశాలలో 84 మంది విద్యార్థులకు 12 మంది చొప్పున హాజరయ్యారు. సత్తుపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో ఇద్దరు విద్యార్థులు, వేంసూరు మండలం అడసర్లపాడు ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు.

ఎర్రుపాలెం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం తెరుచుకున్నాయి. వేసవి సెలవులు 45 రోజులు ముగియడంతో విద్యార్థులు బడి బాట పట్టారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో హాజరుశాతం కేవలం 30 శాతానికి పడిపోయింది. పాఠశాల గదుల్లో ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు ఉక్కపోతకు అల్లాడిపోయారు. కొన్ని రోజుల పాటు సెలవులు పొడిగించాలని, లేకుంటే ఒక్కపూట బడులకు ప్రభుత్వం ఆదేశాలివ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ


మధిర: విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ


వైరారూరల్: గొల్లపూడి పీఎస్‌లో..


సత్తుపల్లిరూరల్: విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సరస్వతి

మధిర: మండలంలోని సిరిపురం దళిత కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను సోమవారం మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా సిరిపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు ఉన్నందున గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యదేవర శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకపుడి పెద బుచ్చయ్య, ఎంపీటీసీ కుమారి, విద్యా కమిటీ చైర్మన్ మమత, ఉపాధ్యాయులు జీబీఎంఎస్ రాణి తదితరులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం, గన్నవరం జెడ్పీహెచ్ఎస్, గొల్లపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. సర్కారు బడుల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పలు పాఠశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, శివన్నారాయణ, కూరకుల సైదయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని సదాశివునిపేట ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను సర్పంచ్ తుంబూరు సరస్వతి, ఉపసర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం టి.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయురాలు ఎం.మాలతి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి


వైరా/తల్లాడ: ఈ నెల 15న ఖమ్మంలో నిర్వహించే కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి రామ్మోహన్‌రావు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. ఈ సభకు వైరా, సత్తుపల్లి నియోజక వర్గం నుంచి కార్యకర్తలను భారీగా తరలించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, భూక్యా శ్యాంసుందర్ నాయక్, బీపీ నాయక్, మోహన్‌నాయక్, బండారు నరేష్, కొవ్వూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, రామలింగేశ్వర్‌రావు, వీరంరాజు, వెంకటరామారావు, గుమ్మా రామకృష్ణ, రాంబాబు, శ్రీనివాస్, నరసింహారావు, నాగస్వామి, బాలాజీ, రమేష్, కృష్ణారావు పాల్గొన్నారు.



వైరా: మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యుడు రామ్మోహన్‌రావు

కార్యకర్తలు బాహా బాహీ..

సన్నాహక సమావేశంలో బీజేపీ కార్యకర్తలు నాయకుల సమక్షంలోనే బాహా బాహీకి దిగారు. వైరా అసెంబ్లీ ఇన్‌చార్జ్, టౌన్ అధ్యక్షుడు ఒక వర్గానికే సమాచారం ఇచ్చి తమకు సమాచారం ఇవ్వడం లేదని మరో రెండు వర్గాల నాయకులు ఆందోళన చేశారు. అనంతరం వైరా నియోజకవర్గ నాయకులు మూడు వర్గాల వారు బాహా బాహికి దిగారు. ఒకరిని ఒకరు నెట్టి వేసుకున్నారు.

రావోజితండాలో బొడ్రాయి ప్రతిష్ఠ


కారేపల్లి: బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలో ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్తులు


ఎర్రుపాలెం: అయ్యవారిగూడెంలో సమ్మక్క, సారలమ్మలను గద్దెపైకి తెస్తున్న పూజారులు

కారేపల్లి: మండలంలోని రావోజితండా గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితులు గుండు రామచంద్రమూర్తి, సురేష్ శర్మల ఆధ్వర్యంలో గ్రామస్తులు హోమ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ పద్మామోహన్, గ్రామస్తులు లక్ష్మణ్, హాము, కిషన్, రాంబాబు, బాలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే..

కొణిజర్ల: వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని రాజ్యాతండా బొడ్రాయి (నాభిశిల)ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం పలువురి శుభకార్యాలు, మృతుల కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ..


ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెం గ్రామంలో సోమవారం దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. సమ్మక్క, సారలమ్మ, ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహాలను ఆలయ అర్చకుడు వెదురు నాగిరెడ్డి, మేడారం ఆలయ అర్చకులతో కలిసి ఉదయం 9:45 గంటలకు శాస్త్రోక్తంగా, మేళతాళాల నడుమ ప్రతిష్ఠించారు. అమ్మవార్లను గద్దెల ప్రతిష్ఠ చేసిన అనంతరం పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం


సత్తుపల్లి పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పాతసెంటర్ హైస్కూల్‌లో సోమవారం డిజిటల్(ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్) తరగతులను కౌన్సిలర్ ఎస్‌కె మౌలాలీ ప్రారంభించారు. హెచ్‌ఎం నక్కా రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనంతరం ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి సైకిల్‌ను అందిస్తామని ప్రకటించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీ ఈసెట్‌లో 'మిస్ట్' విద్యార్థుల ప్రతిభ


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో యాజమాన్యం

సత్తుపల్లిరూరల్: పీజీ ఈసెట్ ఫలితాల్లో సత్తుపల్లి మండలం కొత్తూరులోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల(మిస్ట్) బీటెక్ నాలుగో సంవత్సరం విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుంచి 51 మంది రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, అధ్యాపకులు అభినందించారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం


సత్తుపల్లిలో 2కే రన్ చేపడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, తదితరులు


వైరా: 2కే రన్ పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్


మధిర: ర్యాలీ ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ లత

మధిర: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక వైఎస్ఆర్ చౌరస్తా వద్ద మధిర సీఐ ఒడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. స్థానిక వైఎస్ఆర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన 2కే రన్ ట్యాంక్ బండ్ మీదుగా కట్ట మైసమ్మ ఆలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో మొదటి స్థానంలో నిలిచిన కొండూరు చరణ్ శ్రీవాత్సవ్‌కు గోల్డ్ మెడల్ అందజేశారు. కార్యక్రమంలో మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కార్తీక్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, కమిషనర్ అంబటి రమాదేవి, డాక్టర్ వెంకటేష్ పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.

వైరాలో 2కే రన్ విజయవంతం..

వైరా: వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 2కే రన్ విజయవంతంగా ముగిసింది. ఈ రన్‌లో వైరా సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి 2కే రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ ఎంఏ రహమాన్, సీఐ సురేష్, వివిధ పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు సిబ్బంది, వైరా నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

సత్తుపల్లి: సత్తుపల్లిలో జేవీఆర్ డిగ్రీ కళాశాల మైదానం నుంచి సిద్దారం రోడ్డులోని శ్రీలక్ష్మి ప్రసన్న ఫంక్షన్‌హాల్ వరకు నిర్వహించిన 2కే రన్ విజయవంతమైంది. ఈ పరుగును ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ పరుగులో ఎమ్మెల్యేతో పాటుగా ఏసీపీ రామానుజం, బెటాలియన్ కమాండెంట్ జమీల్‌పాషా, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆర్డీఓ సూర్యనారాయణ, కమిషనర్ కె.సుజాత, ఎండీఓ సుభాషిని, ఎఫ్ఆర్ఓ వెంకటేశ్వర్లు, సీఐలు కరుణాకర్, హనూక్, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీలు హైమావతి, వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీలు రామారావు, మోహన్‌రావు, అన్ని శాఖల ధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి


కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాందాస్

కారేపల్లి: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రజలు గుర్తించారని టీపీసీసీ సభ్యుడు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి సినిమాహాల్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారని, రుణమాఫీ, పంటల కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈమేరకు ప్రజలంతా కాంగ్రెస్‌కు గెలిపించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. నాయకులు మేదరి టోనీవీరప్రతాప్, హీరాలాల్, భీముడు, తాజుద్దీన్, తోటకూరి రాంబాబు, పాటి నర్సయ్య, సట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

పెనుబల్లి: మండలంలోని మండాలపాడులో నాలుగేళ్ల క్రితం 40 మందికి ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇళ్ల స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలంటూ లబ్ధిదారులు సోమవారం పెనుబల్లి తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి, తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందించారు. డబుల్ ఇళ్ల కాలనీకి తాగునీరు, వీధి దీపాల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు విఠల్‌రావు, తిరుపతిరావు, మోహన్‌రావు, సాంబశివరావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి..

బోనకల్: రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ సీహెచ్ రమణికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముత్తారపు గిరి మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ, పంటల నష్టపరిహారం నేటి వరకు అందిచలేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం నాయకులు జక్కా మోహన్‌రావు, పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, రవి, ఉపేందర్, రాంబాబు తదితరులు ఉన్నారు.

గ్రామస్తుల ఆందోళన

కొణిజర్ల: భారీ డంపర్లతో మండలంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రహదారికి బస్వాపురం మీదుగా మట్టి తోలకాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో బస్వాపురం రోడ్లు ధ్వసమవడమే కాకుండా గుంటలు పడి దుమ్ములేస్తుంది. కాంట్రాక్టర్లు కనీస చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఆత్మ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు రోడ్లపై ట్రాక్టర్లను అడ్డంగా పెట్టి లారీలను నిలిపి ఆందోళన చేపట్టారు. దీంతో సంబంధిత సూపర్‌వైజర్లు, సివిల్ ఇంజనీర్లు సంఘటనా స్థలానికి చేరుకొని రోడ్డు మరమ్మతులు చేయించి దుమ్ము లేవకుండా నీటి తడులు జరుపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

శంకుస్థాపన

కల్లూరురూరల్: మండలంలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఆంజనేయస్వామి దేవాలయానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం తరఫున రూ.27 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సర్పంచ్ సుబ్బారావు, ఎంపీటీసీ మేరమ్మ, సొసైటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్ తోటకు నిప్పు పెట్టిన దుండగులు

మధిర: మండలంలోని మల్లారం గ్రామంలో బీజేపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావుకి చెందిన ఐదు ఎకరాల సుబాబుల్ తోటకు సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఈ సందర్భంగా ఏలూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత నెల 28న, ఈనెల 5న తమ సుబాబుల్, మామిడి తోటలకు సైతం దుండగులు నిప్పంటించారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారంలో బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తమ పొలాలకు నిప్పు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులు స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మండలం కిష్టారం సమంత లారీయార్డ్ ప్రాంగణంలో సోమవారం జాగృతి ఆధ్వర్యంలో సంపూర్ణ సురక్ష ఎయిడ్స్, హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లారీ డ్రైవర్లు, క్లీనర్లకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.కొండల్‌రావు, సత్తుపల్లి ఐసీటీసీ కౌన్సిలర్ కుభేరుడు, ఎల్‌టీ ఖాద్రి, జీఎస్‌ఎం హేమలత, సరస్వతి, భవాని, ఖాసింబీ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు సిబ్బందికి సన్మానం

వైరారూరల్: మండలంలోని నారపునేనిపల్లి గ్రామంలో కంటి వెలుగు సిబ్బందికి సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. గత ఐదు నెలలుగా వైరా మండల వ్యాప్తంగా సుమారు 20 వేల మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 10 వేల మందికి పైగా కళ్లజోడులు పంపిణీ చేసిన సందర్భంగా కంటి వైద్యనిపుణులు వుంద్రూ శ్యాంబాబు, బాంధవి, డీఈఓ కిరణ్ తదితరులను సర్పంచ్ శీలం సుజాత, ఎంపీటీసీ వెంకటరామిరెడ్డిలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉదయలక్ష్మీ, డాక్టర్, బాబు, మానస, సూపర్‌వైజర్ అనంతరాములు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కల్లూరులో షాదీఖానా నిర్మాణ పనులు ప్రారంభం


షాదీఖానా నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

కల్లూరు: కల్లూరులో షాదీఖానా నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభమైయ్యాయి. సోమవారం ముస్లీం కమిటీ ఆధ్వర్యంలో.. పీఆర్ డీఈ రావిరాల రాంబాబు, ఏఈ కె.వెంకటేశ్వరరావుల సమక్షంలో నిర్మాణ పనులను ప్రారంభించారు. ముస్లింల కోరిక మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో ప్రభుత్వం నుంచి రూ.75 లక్షలు మంజూరు చేయించడంతో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జిల్లా కమిటీ సభ్యుడు చందర్‌రావు, ముస్లీం కమిటీ మండల సదర్ సయ్యద్ అలీ, మసీద్ సదర్ ఎస్‌కే ఇమామ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కమ్లి, ముస్లీం ప్రముఖులు ఎస్‌కే అమీరుద్దీన్, ఎస్‌డీ ఇషాక్, ఎండీ అయూబ్, ఎస్‌కే యాకూబ్ అలీ, ఎస్‌కే ఉస్మాన్, తురాబల్లి, సయ్యద్ రవూఫ్, ఎస్‌కే మదార్ సాహెబ్, ఎస్‌కే జానిమియా తదితరులు పాల్గొన్నారు.